# <u>స్థాయీ సంఘు సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘు సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.19-07-2022 మంగళవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c,
విజయవాడ, తేది: 16-07-2022. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/42- ది.08-06-2022 బుధవారం జరిగిన స్థాయీ సంఘు సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/43- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.83 MA&UD, **తేది.**15-3-1997 **మరియు** G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము ఆస్థిపన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా వివిధ మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.**83** MA&UD, **తేది.**15-3-1997 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసులో వున్న వారి ఒక సొంత భవనమునకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి, ఆస్తిపన్నును చెల్లించుట మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బందికి చెంది **ఇంటి** యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించవచ్చును:-

(ఎ) స్వీయ అధీనము : గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను;

(బి) ఒక భవనము/స్థలము మాత్రమే: మాజీ సైనికోద్యోగి/వితంతువు/సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే ఒక్క గృహము/ఆస్తి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-2 పరిధిలో ఈ క్రింది తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటిపన్ను మినహాయింపు కొరకు ఆర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికులు అందరు వారి భవనములలో సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దెదారులకు ఇచ్చియుండలేదు.

EX-SERVICEMAN PROPERTY TAX EXEMPTION AS ON 03-06-2022

| SL. No. | FILE NO. | NAME (Sarvasri) | ASSESSMENT No. | WARD No. |
|---|---|---|---|---|
| 1 | A8-101528/2022 | PIDATALA JAYA PRAKASH | 1073244652 | 1 |
| 2 | A5-101520/2022 | CHEBOYINA SIVA PARAMESWARA RAO | 1073247434 | 53 |
| 3 | A5-100959/2022 | UPPICHERLA DURGA, W/O.U. CHANDRA SHEKHAR | 1073170782 | 55 |
| 4 | A5-102061/2022 | VUTUKURI PRABHAKARA RAO | 1073245523 | 52 |
| 5 | A9-102061/2022 | S.VIJAYALAKSHMI, W/O.LATE S.VENKATA RAMA RAO | 1073085038 | 45 |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ **88** సబ్ సెక్షన్ 5(ii) మరియు ప్రస్తుతము అమలులో ఉన్న G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 **ప్రకారము విజయవాడ నగరపాలక** సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్థిపన్ను నుండి మినహాయింపు ఇచ్చుటకు గౌరవ స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(Rc.AC-2/A5-121036/2019)

3/44- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-II కార్యాలయము పరిధిలో 58వ వార్డు నందు "ది పెంతికోస్టల్ మిషన్" (చర్చి) పేరుతో గల ఆస్థి అసెస్మెంట్ నెం.1073241052 మొదటి అంతస్తునకు GHMC Act 1955**ను** అనుసరించి మతపరమైన భవనాలకు ఆస్తి పన్ను నందు జనరల్ టాక్స్ మినహాయింపు కోరియున్నారు.

సదరు ఆస్థికి గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుల గల భవనము కలదు. గ్రౌండ్ ఫ్లోర్ నందు నివాస ఉపయోగమునకు అసెస్మెంట్ నెం.1073241053**కు** @ Rs.934/- అర్ధ సంవత్సరపు పన్ను నగరపాలక సంస్థ వారికి ఇప్పటివరకు చెల్లించుచున్నారు.

కమీషనర్ గారి ఆదేశములను అనుసరించి సదరు ఆస్థిపన్ను మినహాయింపు పై సోషల్ ఆడిట్ కమిటీ వారి నివేదిక ది.19-5-2022 అనుసరించి ప్రజల ఆరాధన భవనాలకు జనరల్ టాక్స్ మినహాయింపు ఇవ్వవచ్చునని పేర్కొనియున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-II కార్యాలయము పరిధిలో 58వ వార్డు నందు "ది పెంతికోస్టల్ మిషన్" **(**చర్చి) పేరుతో గల ఆస్థి అసెస్మెంట్ నెం.1073241052 మొదటి అంతస్తునకు G.O.Ms.No.198, MA & UD (J1) Department, dt.24-11-2020 Rule Sl. No.14 (1) (i) **అనుసరించి** ప్రజల ఆరాధన భవనాలు మరియు స్థలాలకు జనరల్ టాక్స్ మినహాయింపు ఇవ్వవచ్చును.

మొదటి అంతస్తు ప్రార్ధన మందిరము (చర్చ్)గా గల అసెస్మెంట్ నెం.1073241052**కు** @ Rs.6,229/- **ఆస్థి పన్ను నకు** G.O.Ms.No.198, MA & UD (J1) Department, dt.24-11-2020 Rule Sl. No.14 (1) (i) లను అనుసరించి మతపరమైన భవనాలకు ఆస్థి పన్ను నందు జనరల్ టాక్స్ మినహాయింపు ఇవ్వవచ్చు. ప్రస్తుతము సదరు అసెస్మెంట్ నెంబర్. 1073241052**కు ది.**31-03-2022 వరకు పన్ను చెల్లించియున్నారు.

కావున "ది పెంతికోస్టల్ మిషన్" (చర్చి) మొదటి అంతస్తు అసెస్మెంట్ నెం.1073241052**కు** ప్రస్తుతం అమలులో ఉన్న G.O.Ms.No.198, **ది.**24-11-2020**ను** అనుసరించి మతపరమైన భవనాలకు జనరల్ టాక్స్ మినహాయింపు అమలుచేయుటకు స్థాయీ సంఘం వారికి వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.A8-121808/2020)

4/45- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో SHG నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించు నిమిత్తము రెడీమేడ్ ఫ్యాషన్ గార్మెంట్స్ తయారీ నందు శిక్షణ ఇచ్చుటకు మరియు వారి ఆర్థిక స్థితిగతులను అభివృద్ధి పరుచుటకు విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యములో బ్రహ్మానంద రెడ్డి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ నందు 2005 నుండి శిక్షణా కేంద్రము నిర్వహించబడుచున్నది.

బ్రహ్మానంద రెడ్డి కాంప్లెక్స్ నందు నిర్వహించుచున్నశిక్షణా కేంద్రమునకు ఇన్స్ట్రక్టర్ గా శ్రీ కోలా సత్యనారాయణ రూ.13000/-లు గౌరవ వేతనముతో పనిచేయుచున్నారు. వీరి సేవలను స్థాయి సంఘము వారి తీర్మానము నెం.3/136/2021-2022, **ది.**10/01/2022 **ప్రకారం ది.**02-07-2020 **నుండి** 31-05-2021 వరకు 11 నెలల కాలం పాటు పొడిగింపును ఆమోదిస్తూ ప్రతి 4 డివిజన్ లకు కలిపి ఒక్కొక్క ప్రాంతములో ట్రైనింగ్ ఇప్పించవలసినదిగా తీర్మానించినారు. స్టాండింగ్ కమిటి వారి తీర్మానము అమలు పరుచుటకు గాను శిక్షణ కేంద్రములను పెట్టుటకు తగిన భవనముల కొరకు పరిశీలించ**వలసినదిగా** C.D.O - I, II, III లకు సర్క్యులర్ ను జారీ చేయడమైనది. వారు తగిన ప్రదేశములను ఆఫీసు వారికి అందచేసిన తదుపరి కుట్టు మిషన్ శిక్షణ కేంద్రముల ఏర్పాటుకు చర్యలు తీసుకొనబడును, శ్రీ కోలా సత్యనారాయణ సర్వీస్ కాల పరిమితి ది.31-05-2021 తో ముగిసినది.

శ్రీ కోలా సత్యనారాయణ, ఇన్స్ట్రక్టర్ ది.7-04-2022 న తన అర్జీ ద్వారా విజయవాడ చుట్టుగుంట కాంప్లెక్స్ నందు SHG మరియు నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించుటకు రెడీమేడ్ ఫ్యాషన్ డిజైన్ నందు శిక్షణ ఇచ్చుచున్నానని తనను ఇన్స్ట్రక్టర్ గా ది.02-06-2021 **నుండి** 30-04-2022 వరకు కొనసాగించవలసినదిగా మరియు తనకు పెండింగ్ జీతం ఇప్పించవలసినదిగా కోరినారు.

పై సూచిక-3ను అనుసరించి, శ్రీ కోలా సత్యనారాయణ, ఇన్స్ట్రక్టర్ విజయవాడ చుట్టుగుంట కాంప్లెక్స్ నందు SHG మరియు నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించుటకు రెడీమేడ్ ఫ్యాషన్ డిజైన్ నందు శిక్షణ ఇచ్చుచున్నారు అని COVID-19 సమయంలో ఇందిర ఫ్యాషన్ మహిళల ద్వారా కూడా మాస్క్ లు కుట్టించడం జరిగిందని సక్రమంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి అని తమ రిపోర్ట్ ద్వారా పి. ఉమా మహేశ్వరీ, సి.డి.ఒ గారు తెలియజేసినారు.

కావున శ్రీ కె. సత్యనారాయణ గారి సేవలను ఒక రోజు అనగా ది.01-06-2021 న నిలుపుదల చేసి మరొక 11 నెలలు కాలము పాటు అనగా ది.02-06-2021 **నుండి ది.**30-4-2022 **వరకు** ప్రస్తుతము చెల్లించుచున్న గౌరవ వేతనంతో కాంట్రాక్ట్ పద్ధతిపై నెలకు రూ.13000**/-లు** చెల్లించుచున్న వీరి కాలపరిమితి పొడిగించు విషయమై తగు నిర్ణయం కొరకు స్థాయీ సంఘం వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (**ఆర్.సి.యు**4-16388/2004)

5/46- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన శిల్పో షోరూమ్ ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకిచ్చుటకుగాను ది.13-05-2022న టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ఈనాడు దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.02-06-2021వ తేది సాయంత్రము గం.4.00 గం.లకు

ఎస్టేట్ ఆఫీసరు గారి కార్యాలయములో టెండరు కమిటీ వారి ఆధ్వర్యములో బహిరంగ వేలము నిర్వహించి టెండర్లు తెరవడమైనది. సదరు టెండరు నందు ఆఫర్ చేసిన లీజు మొత్తము వివరములు ఈ క్రింది పట్టికలో చూపటమైనది.

శిల్కో షోరూమ్ ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము:

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన లీజు మొత్తము రూ. | బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ. | సీల్ టెండరులో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | దరావతు శ్రీనివాస నాయక్ (హెచ్చు పాటదారుడు) | 8,34,720/- | 14,25,000/- | 11,00,016/- | 2,09,000/- |
| 2 | డి.బాలసుబ్రహ్మణ్యం | 8,34,720/- | 14,20,000/- | 8,90,001/- | 2,10,000/- |
| 3 | యస్.సురేంద్రబాబు | 8,34,720/- | 8,55,000/- | 8,55,678/- | 2,08,680/- |
| 4 | పి.మణిదీప్ | 8,34,720/- | 8,75,000/- | 9,16,000/- | 2,08,680/- |
| 5 | టి.రాజేంద్ర ప్రసాద్ | 8,34,720/- | 12,95,000/- | 10,55,555/- | 2,10,000/- |
| 6 | యం.రామకృష్ణ | 8,34,720/- | 12,10,000/- | 9,10,116/- | 2,09,000/- |

పై పట్టికలో తెలియజేయబడిన ప్రకారము హెచ్చు పాటదారు అయిన శ్రీ దరావతు శ్రీనివాస నాయక్, S/o.డి.బొజ్యా నాయక్ గారు రూ.14,25,000/-లను బహిరంగ వేలములో కోట్ (Quote) చేసినందున, హెచ్చు టెండరుదారునిగా గుర్తించటమైనది మరియు టెండరు నిబంధనల ప్రకారము, నగరపాలక సంస్థ నిర్ణయించిన కనీస గుడ్ విల్ మొత్తములో 25% అనగా రూ.2,09,000/-లను డిమాండ్ డ్రాఫ్ట్ నెం.383272, ది.01-06-2022, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్వారా నగరపాలక సంస్థకు చెల్లించినారు. బ్యాలెన్సు లీజు మొత్తము మరియు అమలులో ఉన్న పన్నులతో కలిపి చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సరము కాలమునకు లీజుకు ఇచ్చు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-109855/2021 – E.No.8675)

6/47- విజయవాడ నగరపాలక సంస్థ మెయిన్ ఆఫీసు ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము, రోడ్ సైడ్ మార్జిన్స్ నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకిచ్చుటకుగాను ది.13-05-2022న టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ఈనాడు దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.02-06-2022వ తేది సాయంత్రము గం.4.00 గం.లకు ఎస్టేట్ ఆఫీసరు గారి కార్యాలయములో టెండరు కమిటీ వారి ఆధ్వర్యములో బహిరంగ వేలము నిర్వహించి టెండర్లు తెరవడమైనది. సదరు టెండరు నందు ఆఫర్ చేసిన లీజు మొత్తము వివరములు ఈ క్రింది పట్టికలో చూపటమైనది.

మునిసిపల్ కార్పోరేషన్ మెయిన్ ఆఫీసు, రోడ్ సైడ్ మార్జిన్స్ పార్కింగ్ ప్రదేశము, విజయవాడ:

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన లీజు మొత్తము రూ. | బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ. | సీల్డ్ టెండరులో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| *1* | *2* | *3* | *4* | *5* | *6* |
| 1 | కుప్పిలి దుర్గారావు (హెచ్చు పాటదారుడు) | 1,93,140/- | 2,03,140/- | 1,95,999/- | 48,500/- |
| 2 | బి.దివాకర్ బాబు | 1,93,140/- | -- | 2,00,000/- | 48,285/- |
| 3 | యం.డి.నాగూర్ ఖాన్ | 1,93,140/- | -- | 1,94,009/- | 48,500/- |

పై పట్టికలో తెలియజేయబడిన ప్రకారము హెచ్చు పాటదారు అయిన శ్రీ కుప్పిలి దుర్గారావు, S/o.కె.కనకారావు గారు రూ.2,03,140/-లను బహిరంగ వేలములో కోట్ (Quote) చేసినందున, హెచ్చు టెండరుదారునిగా గుర్తించటమైనది మరియు టెండరు నిబంధనల ప్రకారము, నగరపాలక సంస్థ నిర్ణయించిన కనీస గుడ్ విల్ మొత్తములో 25% అనగా రూ.48,500/-లను డిమాండ్ డ్రాఫ్ట్ నెం.850975, ది.02-06-2022, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్వారా నగరపాలక సంస్థకు చెల్లించినారు. బ్యాలెన్సు లీజు మొత్తము మరియు అమలులో ఉన్న పన్నులతో కలిపి చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సరము కాలమునకు లీజుకు ఇచ్చు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-109856/2021 – E.No.8677)

7/48- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 45వ డివిజన్ నందు గల CVR ఫ్లై ఓవర్ నందు సర్వీస్ రోడ్ నందు అవుట్ ఫాల్ డ్రైన్ కు గ్రేటింగ్స్ నిర్మించుటకు అంచనాలు తయారు చేయవలసిందిగా ఉన్నతాధికారులు ఆదేశించినారు.

కావున, అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు **SSR** 2021-22 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.41,27,**000/-** లు వచ్చియున్నది.

అంచనా విలువ రూ.41,27,**000/-**ల రూపాయలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ఉంచడమైనది.

| **Sl.No** | **Name of the work** | **Estimate Amount in Lakhs** |
|---|---|---|
| **1** | **4**5వ డివిజన్ నందు గల CVR ఫ్లై ఓవర్ నందు సర్వీస్ రోడ్ నందు అవుట్ ఫాల్ డ్రైన్ కు గ్రేటింగ్స్ నిర్మించుట గురించి.<br>డ్రెయిన్ లెంగ్త్ – 220.00 మీ. | 41.27 |
| | మొత్తము | 41.27 |

అంచనా విలువ రూ.41,27,000/-ల రూపాయలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(E6-109668/2022)

8/49- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోని సర్కిల్-3 ఇంజనీరింగ్ విభాగము నందు జమ్మి చెట్టు సెంటర్ నుండి RR దర్బార్ మీదుగా మథర్ థెరిస్సా స్టాట్యు వరకు మొఘల్రాజపురం కొండ ప్రాంతము నుండి వచ్చిన వర్షపు నీరు కొంత భాగము టిక్కల్ రోడ్డు డ్రైన్ ద్వారా బందర్ కెనాల్ కు మరియు కొంత భాగము పాలిక్లినిక్ డ్రైన్ ద్వారా పుల్లేటి డ్రైన్ నకు కలుస్తున్నది. పెద్ద వర్షము వచ్చినపుడు మొఘల్రాజపురం కొండ ప్రాంతము నుండి వచ్చిన వర్షపు నీరు జమ్మిచెట్టు సెంటర్ నందు ఎక్కువ సేపు నీరు నిలచి యుండుట జరుగుచున్నది. కావున RR దర్బార్ నుండి MG రోడ్డు వరకు డ్రైన్ నిర్మాణము చేపట్టటం వలన వర్షపు నీరు బందరు కాలువ నందు కలుపుటకు అవకాశము ఉన్నది.

విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ గారి ఆదేశముల మేరకు సదరు RR దర్బార్ నుండి MG రోడ్డు వరకు డ్రైన్ నిర్మాణమునకు అంచనాలు రూ.49,52,000/-లకు తయారు చేయటమైనది. సదరు కావలసిన మొత్తము రూ.49,52,000/- 2022-23 సంవత్సరము విజయవాడ నగరపాలక సంస్థ సాదారణ నిధుల నుండి పనిని చేపట్టుటకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

(Rc. EE-III/111372/2022)

9/50- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోని సర్కిల్-3 ఇంజనీరింగ్ విభాగము నందు జమ్మి చెట్టు సెంటర్ నుండి RR దర్బార్ మీదుగా మథర్ థెరిస్సా స్టాట్యు వరకు మొఘల్రాజపురం కొండ ప్రాంతము నుండి వచ్చిన వర్షపు నీరు కొంత భాగము టిక్కల్ రోడ్డు డ్రైన్ ద్వారా బందర్ కెనాల్ కు మరియు కొంత భాగము పాలిక్లినిక్ డ్రైన్ ద్వారా పుల్లేటి డ్రైన్ నకు కలుస్తున్నది. పెద్ద వర్షము వచ్చినపుడు మొఘల్రాజపురం కొండ ప్రాంతము నుండి వచ్చిన వర్షపు నీరు జమ్మిచెట్టు సెంటర్ నందు ఎక్కువ సేపు నీరు నిలచి యుండుట జరుగుచున్నది. కావున RR దర్బార్ నుండి MG రోడ్డు వరకు డ్రైన్ ద్వారా వచ్చిన వర్షపు నీరు పోవుటకు MG రోడ్డు నందు బాక్స్ కల్వర్ట్ నిర్మించుట వలన వర్షపు నీరు బందరు కాలువ నందు కలుపుటకు అవకాశము ఉన్నది.

విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ గారి ఆదేశముల మేరకు సదరు MG రోడ్డు నందు బాక్స్ కల్వర్ట్ నిర్మాణమునకు అంచనాలు రూ.30,52,000/-లకు తయారు చేయటమైనది. సదరు కావలసిన మొత్తము రూ.30,52,000/- 2022-23 సంవత్సరము విజయవాడ నగరపాలక సంస్థ సాదారణ నిధుల నుండి పనిని చేపట్టుటకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

(Rc. EE-III/111374/2022)

10/51- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83, M.A తేది.15.3.97 ప్రకారం ఆస్థిపన్ను నుండి మినహాయింపు ఇవ్వవలసినదిగా శ్రీరామస్వామి రమేష్ గారు, మాజీ సైనిక ఉద్యోగి కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83, M.A తేది.15.3.97 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి ఆస్థిపన్నును చెల్లించుట నుండి మాజీ సైనికోద్యోగులు/వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బందికి చెందిన ఇంటి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా ఈ క్రింది నిబంధనలకు లోబడి మినహాయింపు ఇచ్చియున్నారు.

(ఎ) స్వయముగా నివసించుచున్న గృహములు అతను లేక ఆమె నివసించుచూ ఉండవలెను. సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యులు స్వయముగా నివసించుచున్న గృహములు అయివుండవచ్చును.

(బి) ఒక భవనము/స్థలం మాత్రమే: మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొను ఒకే గృహము/ఆస్థి మాత్రమే ఆస్థిపన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

అందుపై, సర్కిల్-I పరిధిలో ఈ దిగువ తెలిపిన మాజీ సైనిక ఉద్యోగి అయిన శ్రీరామస్వామి రమేష్ గారు ఇంటిపన్ను మినహాయింపు కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనిక ఉద్యోగి వారి భవనము నందు సొంతముగానే నివసించుచున్నారు. ఎటువంటి అద్దెదారులకు ఇచ్చి యుండలేదు మరియు దరఖాస్తుదారు 2022-2023/1 వరకు ఆస్థి పన్ను చెల్లించియున్నారు.

| S.No. | Ward No. | Asst.No. | Name of Assessee | Tax Rs. Per year |
|---|---|---|---|---|
| 1 | 27 | 1073160708 | శ్రీరామస్వామి రమేష్ | 1,328/- |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ మరియు G.O.Ms.No.198, ది.24-11-2020 Rule 14(4b) ప్రకారము పై పేర్కొనిన మాజీ సైనిక ఉద్యోగి అయిన శ్రీరామస్వామి రమేష్ గారు స్వయముగా నివసించుచున్న భవనమునకు చెందిన అసెస్మెంట్ నెం.1073160708కు ఆస్థిపన్ను మినహాయించుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.A1-107402/2022)

11/52- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి నందు రెవిన్యూ వార్డ్ నెం.40, డోర్ నెం.12-5-39 నందు అసెస్మెంట్ నెం.1073027175 గల ఆస్థి శ్రీమతి వీణ గొల్ప గారి పేరు మీద కలదనియూ, సదరు ఆస్తికి 2019-2020, 2020-2021 మరియు 2021-2022 సంవత్సరములకు ఆస్తిపన్ను చెక్కుల ద్వారా మరియు ఆన్ లైన్ ద్వారా చెల్లించియున్నామని, కాని సదరు సంవత్సరములకు సంబంధించిన ఆస్తిపన్ను సకాలములో చెల్లించినను, విజయవాడ నగరపాలక సంస్థ వారు సంబంధిత 3 సంవత్సరములకు విధించిన అపరాధ రుసుము మొత్తము మాఫీ చేయు పక్షములో సదరు ఆస్తికి సంబంధించి మిగిలిన ఆస్తిపన్ను బకాయిలు చెల్లించగలమని తెలియజేయుచూ సదరు విషయమును కమీషనర్ గారి దృష్టికి మరియు కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ వారి దృష్టికి Lr.No.14034/232/2021-K-SEC గల లేఖ ద్వారా తెలియపరచినారు.

అందుపై డోర్ నెం.12-5-39 నందు విజయవాడ నగరపాలక సంస్థ రెవిన్యూ రికార్డులను పరిశీలించగా, సదరు ఆస్తికి సంబంధించిన ఆస్తిపన్నును 2019-2020, 2020-2021 మరియు 2021-2022 సంవత్సరములకు శ్రీమతి వీణగొల్ప గారు క్రింది విధముగా చెల్లించినారు.

అసెస్మెంట్ నెం.1073027175, పేరు: శ్రీమతి వీణగొల్ప:

| వరుస సంఖ్య | సంవత్సరము | చెల్లించిన ఆస్థిపన్ను రూ. | చెక్ నెం. | తేది | అపరాధ రుసుము (వడ్డీ) రూ. |
|---|---|---|---|---|---|
| 1 | 2019-2020 | 21,964/- | 055458 | 14-06-2019 | 4,465/- |
| 2 | 2020-2021 | 21,077/- | Online | 23-05-2020 | 3,447/- |
| 3 | 01-04-2021 to 30-09-2021 | 11,834/- | 329938 | 26-04-2021 | 222/- |
| మొత్తము: | | | | | 8,134/- |

పై విషయముల దృష్ట్యా శ్రీమతి వీణగొల్చ గారు విజయవాడ నగరపాలక సంస్థ పరిధి నందు సర్కిల్-I(రెవిన్యూ)నకు సంబంధించిన అసెస్మెంట్ నెం.1073027175నకు సంబంధించిన ఆస్తికి ఆస్తిపన్నుపై చెల్లించబడిన అపరాధ రుసుము (వడ్డీ) మొత్తము మూడు సంవత్సరములకు వెరసి రూ.8,134/-లుపై పట్టికలో తెలియజేయబడిన విధముగా అపరాధ రుసుము (వడ్డీ) write off చేయుటకుగాను తగు నిర్ణయము కొరకు స్థాయి సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.ఎ14-117000/2021)

12/53- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం. 83, M.A తేది.15.3.97 ప్రకారం ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇవ్వవలసినదిగా శ్రీ అనుపోజు ఆదినారాయణరావు మరియు 6గురు మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83, M.A తేది.15.3.97 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి ఆస్థి పన్నును చెల్లించుట నుండి మాజీ సైనికోద్యోగులు/వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బందికి చెందిన ఇంటి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా ఈ క్రింది నిబంధనలకు లోబడి మినహాయింపు ఇచ్చియున్నారు.

(ఎ) స్వయముగా నివసించుచున్న గృహములు అతను లేక ఆమె నివసించుచూ ఉండవలెను. సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యులు స్వయముగా నివసించుచున్నగృహములు అయివుండవచ్చును.

(బి) ఒక భవనము/స్థలం మాత్రమే: మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొను ఒకే గృహము/ఆస్థి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-I పరిధిలో ఈ దిగువ తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటిపన్ను మినహాయింపు కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనిక ఉద్యోగులు అందరు వారి భవనముల నందు సొంతముగానే నివసించుచున్నారు. ఎటువంటి అద్దెదారులకు ఇచ్చి యుండలేదు.

| S.No. | Ward No. | Asst.No. | Name of Assessee | Tax Rs. |
|---|---|---|---|---|
| 1 | 28 | 1073035638 | అనుపోజు ఆదినారాయణరావు | 718/- |
| 2 | 28 | 1073158854 | బోయిన ఆది నారాయణ | 1941/- |
| 3 | 28(A) | 1073034378 | సానికొమ్ము రమేష్ | 1155/- |
| 4 | 29 | 1073249620 | ఎన్. రామాంజనేయులు | 666/- |
| 5 | 49 | 1073032300 | షేక్ రజియ బేబి W/o. షేక్ మహబ్బూబ్ బాషా | 385/- |
| 6 | 29 | 1073245817 | మాగంటి యామిని, మాగంటి మోహన కృష్ణ చైతన్య | 1005/- |
| 7 | 28 | 1073244935 | సాకం మోపూరి రెడ్డి | 925/- |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ మరియు APM Act., 202A (2) ab ప్రకారము పై పేర్కొనిన మాజీ సైనికోద్యోగులు అయిన శ్రీ అనుపోజు ఆదినారాయణరావు మరియు 6 గురు స్వయముగా నివసించుచున్న భవనములకు చెందిన ఏడు అసెస్మెంట్ నెంబర్లకు ఆస్థిపన్ను మినహాయించుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.A1-113719/2021)

13/54- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోని 8వ వార్డ్ నందు అసెస్మెంట్ నెంబర్ 1073134032 అస్తిదారులైన అడ్మినిస్ట్రేటర్ మరనాత విశ్వాస సమాజము, విజయవాడ వారు తమ దరఖాస్తు నందు గాయత్రీ నగర్, విజయవాడ, డోర్ నెంబర్ 59-2-8/1 నందు గల తమ సంస్థ రిజిస్టర్ అయిన స్వచ్ఛంద సేవా సంస్థ అనియు విరాళములతో ఎటువంటి లాభాపేక్ష లేకుండా సేవ దృక్పథంతో నిర్వహించబడుచున్న సంస్థ అనియు సదరు ఆస్థికి 2007 సంవత్సరంలో General Tax మినహాయింపు యిచ్చినారనియు, 2018-19 సంవత్సరమునకు పన్ను మినహాయింపు లేకుండా పూర్తి పన్ను చెల్లించవలసినదిగా నోటీసు యిచ్చినందున వారి చారిటబుల్ ట్రస్ట్ పరిధిలో ఆస్తి పన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా కోరుతూ అర్జీని దాఖలు చేసియున్నారు.

సదరు అర్జీపై విచారణ జరుపగా 8వ వార్డ్ నందు అసెస్మెంట్ నెంబర్ 1073134032 గల ఆస్తి గ్రౌండ్ మరియు నాలుగు అంతస్తుల బిల్డింగ్ నందు గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులు దైవ సంబంధిత కార్యక్రమముల కొరకు మరియు 2 మరియు 3 అంతస్తులు పేద విద్యార్థిని మరియు విద్యార్థుల చదువు, నివాసము కొరకు సామజిక సేవా కార్యక్రమములు నిర్వహించున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన విజయవాడ నగర పాలక సంస్థకు అనువర్తించ బడిన G.O.M.S.No.198, dt.24.11.2020 Sl.No.14 [1(i)(iv)] అనుసరించి సామజిక సేవా కార్యక్రమములు నిర్వహించున్న భవనములకు ఆస్తి పన్ను నుండి జనరల్ టాక్స్ మినహాయించుటకు గాను ఉత్తర్వులు ఇచ్చినారు.

మరనాత విశ్వాస సమాజమును స్వచ్ఛంద సేవ సంస్థగా కోర్ట్ వారి ఉతర్వులు WP No.1715/03, dt.24-09-2003, మరియు Rc.A12-46489/2006, dt.18-05-2007 అప్పటి కమీషనర్ గారి ఉత్తర్వుల ప్రకారము సదరు ఆస్తికి 2008 నుండి పన్ను మినహాయింపు ఇచ్చినారు. 2011 నుండి సదరు

ఆస్థికి గ్రౌండ్ మరియు 4 అంతస్తులకు అర్ధ సంవత్సరమునకు రూ.79,187/-పన్ను విధించినారు. ఆస్థి పన్ను 2008 నుండి మినహాయింపులో ఉన్నందున అర్జీదారుడు పెంచిన పన్ను ప్రకారము కాక మినహాయింపు ప్రకారము పన్ను 2018-2019/2 పన్ను చెల్లించినారు.

కావున 8వ వార్డు లోని అసెస్మెంట్ నెం.1073134032 గల ఆస్థికి పన్ను మినహాయింపు యిచ్చుటకు సదరు ఆస్తి యందు అదనముగా నిర్మించిన రెండు అంతస్తులకు కలిపి మొత్తం రూ.79,187/- ది.1-4-2011 పన్నువిధించబడినది. మరియు 1.4.2021 నుండి కాపిటల్ వాల్యూ ప్రకారము పన్ను రూ.91,065/- విధించబడినది. జనరల్ టాక్సు మినహాయింపు 1.4.2019 నుండి ఇవ్వవలసి యున్నది.

1.4.2017 to 31.3.2021

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. | ఆస్థి పన్ను | - రూ. 70877/-లు | జనరల్ టాక్స్ | 7.28% | - | 35561 |
| 2. | విద్యా పన్ను | - రూ.2444/-లు | వాటర్ టాక్స్ | 0.45% | - | 2198 |
| 3. | లైబ్రరీ సెస్ పన్ను | - రూ.5866/-లు | డ్రైనేజ్ టాక్స్ | 2.95% | - | 14410 |
| | | | లైటింగ్ టాక్స్ | 1.58% | - | 7718 |
| | మొత్తం పన్ను | రూ. 79,187/-లు | కాన్సర్ వెన్సీ టాక్స్ | 2.25% | - | 10990 |
| | | | | | | రూ.70,877/- |

కావున గాయత్రీ నగర్, విజయవాడ, డోర్ నెంబర్ 59-2-8/1 నందు గల మరనాత విశ్వాస సమాజము వారి అసెస్మెంట్ నెంబర్ 1073134032 గల ఆస్థి 1.4.2017 నుండి జనరల్ టాక్స్ 35,561/- మరియు G.O.M.S.No.198, dt.24.11.2020 ననుసరించి Sl.No.14 [1(i)(iv)] అనుసరించి పన్ను మినహాయింపు యిచ్చుటకు గాను స్థాయి సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.A12-10073/2007)

14/55- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 17వ వార్డు లోని అసెస్మెంట్ నెంబర్ 1073091731 గల ఆస్థికి ది.01-04-2011 నుండి ఆస్థిపన్ను రూ.72,011/- నుండి రూ.99,761/-లకు పెంపుదల చేయగా సదరు ఆస్థి యజమాని శ్రీ మాగంటి సుబ్రహ్మణ్యం గారు CMA No.141/211 ద్వారా కోర్టు నందు దావా వేసినారు. కోర్ట్ వారు పిటిషనరుకు అనుకూలముగా అర్ధ సం. ఆస్థిపన్ను రూ.72,011/-లుగా తీర్పు ఇచ్చినారు. నగరపాలక సంస్థ వారు సదరు తీర్పుపై CMSA No.12/2013 ద్వారా అప్పీల్ కు వెళ్ళగా మీడియేషన్ సెంటర్ ద్వారా అర్ధ సం. నకు రూ.90,000/-లు పన్ను నిర్ణయించుచూ ది.01-04-2011 నుండి ఉత్తర్వులు ఇచ్చినారు. పిటిషనరు కోర్ట్ వారి తీర్పు ప్రకారం ది.01-04-2011 నుండి ది.20-21/2 వరకు చెల్లించినారు. ERP Modules నందు ది.01-10-2017 నుండి పన్ను సవరించవలసి యున్నది.

| వరుస నెం. | అర్ధ సంవత్సరము | అర్ధ సంవత్సరమునకు పాత పన్ను | అర్ధ సంవత్సరమునకు పెంచిన పన్ను | CMSA No.12/2013 లోని కోర్ట్ వారి ఉత్తర్వుల ప్రకారము చెల్లించవలసినది. |
|---|---|---|---|---|
| 1 | 1-4-2011 | 72,011/- | 99,761/- | 90,000/- |

కోర్ట్ వారి ఉత్తర్వుల ననుసరించి ERP Modules నందు ది.01-10-2017 నుండి అర్ధ సం.నకు రూ.90,000/-లు సరి చేయుటకు మరియు ది.31-03-2021 నాటికి అధిక డిమాండ్ వలన ది.01-10-2017 నుండి వచ్చిన డిమాండ్ రూ.68,327/-లు మరియు వడ్డీ రూ.78,437/-లు మొత్తము రూ.1,46,764/-లు write off చేయుటకు కోర్ట్ వారు నిర్ణయించిన పన్నును డిమాండ్ నందు సరి చేయుటకు గాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.A11-115040/2021)

15/56- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83 M.A, తేది.15.3.97 ప్రకారం ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇవ్వవలసినదిగా వివిధ మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83 M.A, తేది.15.3.97 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి ఆస్థి పన్నును చెల్లించుట నుండి మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బందికి చెందిన ఇంటి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించవచ్చును:-

(ఎ) స్వీయ ఆధీనము: గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను:

(బి) ఒక భవనము/స్థలం మాత్రమే: మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనినట్టి ఒకే గృహము/ఆస్థి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహయింపుకు వర్తించును.

సర్కిల్-3 పరిధిలో ఈ క్రింది తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటి పన్ను మినహయింపు కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికులు అందరు వారి భవనములలో సొంతముగానే నివసించుచున్నారు. అద్దెదారులకు ఇచ్చి యుండలేదు.

| S.No. | Ward No. | Asst.No. | Name of Assessee | Tax Rs. |
|---|---|---|---|---|
| 1 | 8 | 1073139804 | పి.చంద్ర శేఖర్ | 875 |
| 2 | 10 | 1073193482 | పి.ధర్మనంద రావు | 1,274 |
| 3 | 11 | 1073125068 | డి. ప్రభావతి | 4,526 |
| 4 | 12 | 1073132485 | Y.V.రాజేష్ బాబు | 238 |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ APM Act. 202 A(2) ab ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇచ్చుటకు గౌరవ స్థాయి సంఘం వారికి వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.A12-118283/2020)

16/57- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 42వ డివిజన్ నందు గల ప్రియదర్శిని కాలనీ నందు కమ్యూనిటీ హాల్ కు మొదటి అంతస్తు అసంపూర్తిగా నిర్మించినందున మిగిలిన పనికి అంచనాలు తయారు చేయవలసిందిగా ఉన్నతాధికారులు ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2021-22 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.27,66,000/-లు వచ్చియున్నది.

అంచనా విలువ రూ.27,66,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

| Sl.No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 42వ డివిజన్ నందు గల ప్రియదర్శిని కాలనీ నందు కమ్యూనిటీ హాల్ కు మొదటి అంతస్తు అసంపూర్తిగా నిర్మించినందున మిగిలిన పనిని పూర్తిచేయుట గురించి.<br>విస్తీర్ణము : 7.72mt x 16.20mt = 125.06sqm | 27.66 |
| | **మొత్తము** | **27.66** |

అంచనా విలువ రూ.27,66,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-111076/2022)

17/58- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 43వ మరియు 45వ డివిజన్ల లోని కబేళ మెయిన్ రోడ్ మరియు ఊర్మిళానగర్ కల్వర్ట్ నందు అసంపూర్తిగా నిర్మించిన స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మించుటకు అంచనాలు తయారు చేయవలసిందిగా ఉన్నతాధికారులు ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2021-22 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.21,45,000/-లు వచ్చియున్నది.

అంచనా విలువ రూ.21,45,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

| Sl.No | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 43వ మరియు 45వ డివిజన్ల లోని కటేళ మెయిన్ రోడ్ మరియు ఊర్మిళానగర్ కల్వర్ట్ నందు అసంపూర్తిగా నిర్మించిన స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మించుట గురించి.<br>స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పొడవు : 338.00mt | 21.45 |
| | మొత్తము | **21.45** |

అంచనా విలువ రూ.21,45,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-111077/2022)

18/59- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-I పరిధిలో ఉన్న 40వ మరియు 41వ డివిజన్ల లోని స్వాతి థియేటర్ జంక్షన్ నుండి NH-65 వద్ద ప్రస్తుతం వున్న RCC కల్వర్ట్ లో డ్రెయిన్ వాటర్ ఫ్రీ ఫ్లో అవ్వటం లేదు. చిన్నపాటి వర్షానికి రోడ్డు మునిగిపోతుంది. ప్రస్తుతం వున్న కల్వర్ట్ PH డిపార్టుమెంటు పర్యవేక్షణలో L&T పరిధిలో కలదు మరియు L&T వారు పనిని ఆపివేయటం జరిగినది.

ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు 40వ మరియు 41వ డివిజన్ల లోని స్వాతి థియేటర్ జంక్షన్ నుండి NH-65 వద్ద RCC కల్వర్ట్ నిర్మించుటకు తయారు చేసిన అంచనా మొత్తము రూ.47.90 లక్షలు అవసరమైయున్నది.

కావున సదరు పనికి తయారు చేసిన అంచనా మొత్తము రూ.47.90 లక్షలు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చును 2022-23 విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నందు చేపట్టుటకు కౌన్సిల్ వారిని ఆమోదము కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది మరియు సదరు పని అత్యవసరముగా చేయవలెను కావున స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు లోబడి టెండర్లు పిలుచుటకు తీసుకొన్న చర్యను ర్యాటిపై చేయవలసినదిగా కోరడమైనది.

(Rc.E6-111523/2022)

19/60- విజయవాడ నగరపాలక సంస్థ స్పోర్ట్స్ విభాగమునకు సంబంధించి నగరములో గల 3 స్విమ్మింగ్ పూల్స్ నందు ప్రస్తుతము నలుగురు స్విమ్మింగ్ కోచ్ లుగా పనిచేయుట జరుగుచున్నది. స్విమ్మింగ్ పూల్ వినియోగించుటకును క్రీడాకారుల రక్షణార్ధము నలుగురు లైఫ్ గార్డు లను (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారిచే లైఫ్ సేవింగ్ మరియు స్విమ్మింగ్ నందు శిక్షణ పొందిన సర్టిఫికేట్ లేదా సమానమైన శిక్షణ పొందిన సర్టిఫికేట్ కలిగిన అభ్యర్దులు) నెలకు రూ.12,000/-లు గౌరవ వేతనము పై (సర్ విజ్జి స్విమ్మింగ్ పూల్ గాంధీనగర్ నందు ఇద్దరినీ, కె.యల్. రావు పార్క్ స్విమ్మింగ్ పూల్ నందు ఒకరినీ మరియు గురునానక్ కాలనీ స్విమ్మింగ్ పూల్ నందు ఒకరిని) నియమించు నిమిత్తము ఆఫీసు వారి సూచనను స్థాయీ సంఘము వారి ముందుంచటమైనది.

(ఆర్‌సి.స్పోర్ట్స్/131379/2022)

20/61- విజయవాడ నగర పాలక సంస్థ నందు పొరుగు సేవ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బందిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఏర్పాటు చేయబడిన APCOS ద్వారా నియామకం చేయుటకు వరకు సదరు పొరుగుసేవ సిబ్బంది యొక్క వేతనాలలో ఎటువంటి అదనపు రుసుము లేకుండా వి.ఎం.సి కి చెందిన CMEY మరియు DWACUA Groups ఇతర ఏజెన్సీల ద్వారా మరియు వారి యొక్క ESI & EPF నెలవారీ చెల్లింపులు మరియు సంబంధిత రికార్డుల నిర్వహణ మరియు సమాచార నిర్వహణ, మరణ భీమా క్లెయిమ్ లు, EPF లోన్‌లు మరియు ఇతర అనుబంధ సేవలు M/s. V.K.Software Solutions ద్వారా 2010 నుండి 2020 వ సంవత్సరం డిసెంబర్ వరకు ప్రతీ కార్మికుడికి నెలకు రూ.28.26 + GST చొప్పున సేవా రుసుము వి.ఎం.సి ద్వారా చెల్లిస్తూ వారి ద్వారా పై తెలిపిన సేవలను వినియోగించుకొనుట జరిగినది.

తదుపరి 2020 నవంబర్ నుండి సిబ్బందిని APCOS ద్వారా నియామకం చేసినందున సదరు సిబ్బంది యొక్క వేతనాలు మరియు ESI & EPF నెలవారీ చెల్లింపులు నేరుగా APCOS విజయవాడ వారి ద్వారా జరుగుచున్న కారణంగా సదరు M/s. V.K.Software Solutions వారి సేవలు నిలిపివేయబడినవి.

కాగా, M/s. V.K.Software Solutions వారు అందించు సేవలు ఈ క్రింద పేర్కొనడమైనది:

- పొరుగుసేవ కార్మికుల మరియు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల వివరాలను సంబంధిత EPF & ESI ఖాతాల నందు పొందుపరచి గుర్తింపు కార్డులను అందజేయడం జరిగినది.
- నెలవారీ EPF & ESI రుసుమును సంబంధిత వ్యక్తిగత ఖతాల నందు జమ చేయడం మరియు రిటర్న్స్ ఫైల్ చేయడం జరిగినది.
- కార్మికులు వారి అర్హత ప్రయోజనాలను ఎప్పటికప్పుడు పొందేందుకు వీలుగా వివిధ ఫారమ్‌లను పూరించడంలోమరియు వాటిని EPF & ESI కార్యాలయాలకు సమర్పించడంలో ఏజెన్సీ కార్మికులకు సహాయం చేస్తుంది.
- అవుట్‌సోర్సింగ్ కార్మికులు మరణించిన సమయంలో, క్లెయిమ్ ఫారమ్‌లను సమర్పించడంలో మరియు ఆధారపడిన కుటుంబ సభ్యులకు మరణ పరిహారం మరియు పెన్షన్ పంపిణీ కోసం ఫైల్‌ను ప్రాసెస్ చేయడంలో ఏజెన్సీ కీలక పాత్ర పోషించింది.
- సదరు ఏజెన్సీ కమిషనర్, VMC వారి తరపున EPF & ESI అధికారుల ముందు మరియు గౌరవ న్యాయస్థానాల ముందు విచారణ / రికార్డుల పరిశీలన సమయంలో మరియు VMC కి వ్యతిరేకంగా జారీ చేసిన ఉత్తర్వులపై స్టే ఆర్డర్‌లు పొందడం వంటి సమయాల్లో ప్రాతినిధ్యం వహించింది.

మరియు APCOS (ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ ఔట్‌సోర్స్ సర్వీసెస్) ద్వారా కార్మికులు నియామకం అయిన తర్వాత, EPF & ESI కంట్రిబ్యూషన్‌లతో పాటుగా నెలవారీ జీతాలు వి.యం.సి జనరల్ ఫండ్ నుండి నేరుగా APCOS ద్వారా ఉద్యోగులకు చెల్లించబడతాయి. ఫలితంగా, జీతాలు మరియు EPF & ESI నెలవారీ బకాయిల చెల్లింపు కోసం ఉద్యోగుల యొక్క వివరాలను APCOS విజయవాడ వారికి బదిలీ చేయడం జరిగినది.

తదుపరి ఉద్యోగులు విజయవాడ నగరపాలక సంస్థ అధికార పరిధిలో భౌతికంగా పని చేస్తున్నప్పటికీ, వారి EPF & ESI రికార్డులను APCOS విజయవాడలో నిర్వహించడం ఆచరణాత్మకంగా చాలా కష్టంగా ఉందని తెలియజేస్తూ ఈ యొక్క ప్రక్రియ కొన్ని నిబంధనలను పాటించకపోవడానికి దారి తీస్తున్నందున అవుట్‌సోర్సింగ్ కార్మికుల ప్రయోజనాలను ప్రభావితం చేస్తుందని తెలియజేస్తూ ప్రతి అవసరానికి సంబంధించి అనగా ముందస్తు దరఖాస్తును పూరించడం, ప్రమాదాలు / మరణ సంఘటనల గురించి తెలియజేయడం, మరణ క్లెయిమ్‌లను సమర్పించడం, ESI కార్డ్ లలో మార్పుల కోసం దరఖాస్తు చేయడం, EPF ఖాతాలలో సవరణలు, ఉచిత ESI ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను పొందడం మొదలైన

వాటి కోసం కార్మికులు విజయవాడలోని APCOS కార్యాలయాన్ని సంప్రదించవలసి వస్తుందని తెలియజేస్తూ ఇటీవల కొన్ని మరణాలు మరియు ప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో కార్మికులు / వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు సంబంధిత పత్రాల ధృవీకరణ మరియు వారికి రావలసిన ప్రయోజనాలకు ఆమోదం పొందటం వంటి వాటి కోసం APCOS విజయవాడ కార్యాలయం, గుంటూరు EPF రీజనల్ కార్యాలయమునకు మరియు విజయవాడ ESI కార్యాలయములను నేరుగా సందర్శించుటకు ఇబ్బందులకు గురవుతున్నారని మరియు అత్యధిక శాతం పారిశుధ్ధ్య కార్మికులలో నిరక్షరాస్యత మరియు వయస్సు ఎక్కువగా ఉన్నవారు ఉన్న కారణముచే సదరు ప్రక్రియ చాలా ఇబ్బందులకు గురి చేస్తుందని సదరు వర్కర్లు నగరపాలక సంస్థ అధికారులకు (అనగా principal employer కు) తెలియపరచుకోవడం జరుగుతున్నది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నందలి ఇతర మునిసిపాలిటీలు మరియు జి.వి.యం.సి, తిరుపతి, గుంటూరు, మచిలీపట్నం తదితర మున్సిపల్ కార్పోరేషన్‌ల లోని ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని EPF & ESI రికార్డుల నిర్వహణలో మరియు వారి ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలకు హాజరు కావడానికి ఆయా పురపాలక సంస్థలు సదరు సేవలను పొందుటకు పూర్వపు పద్ధతిలోనే కన్సల్టెన్సీ సేవలను వినియోగించుకొని సేవా రుసుము చెల్లించే విధంగా అగ్రిమెంట్ తో కూడిన ఒప్పందాన్ని చేసుకొని పొరుగు సేవల సిబ్బందికి అందుబాటులోకి తీసుకొని రావడం జరిగినది. అదే విధంగా వి.ఎం.సి నందు కూడా సదరు సేవల కొనసాగింపు వలన పొరుగు సేవల సిబ్బంది ముఖ్యముగా పారిశుధ్ధ్య కార్మికులకు ప్రయోజనం కాగలదు.

M/s. V.K.Software Solutions వారు గత కొన్ని సంవత్సరాలుగా వి.యం.సి పొరుగు సేవల సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా EPF & ESI సంబంధిత సేవలు అందిస్తున్న తమకు APCOS ద్వారా ఏర్పడ్డ సమస్యలను సులభతరం చేసి కార్మికులకు మెరుగైన ESI & EPF సంబంధిత సేవలను అందుబాటు నందు ఉంచుటకు వీలుగా తమ సేవల కొనసాగింపు చేయవలసినదిగా దరఖాస్తు చేసుకొని సేవలను 24 నెలలు కొనసాగించే విధముగా ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతూ అందుకు గాను ప్రతీ ఉద్యోగికి పూర్వం చెల్లిస్తున్న విధముగానే నెలకు రూ.28.26/- ఉన్న సేవా రుసుమును చెల్లించవలసినదిగా కోరుతూ ప్రతిపాదనలు పంపియున్నారని తెలియజేస్తూ, పై పేర్కొన్న పరిస్థితుల దృష్ట్యా APCOS ద్వారా ఎదురవుతున్న అడ్డంకులను దృష్టిలో ఉంచుకుని వి.ఎం.సి లో వివిధ విభాగాల్లో మంజూరు అయినటువంటి సుమారు 5,000 లకు పైబడిన పొరుగుసేవ ఉద్యోగులు ఉన్నారని తెలియజేస్తూ వారికి సంబంధించిన ESI & EPF సేవలు, డెత్ క్లైయిమ్స్, లోన్స్ మరియు ఇతర అంశాల్లో కార్మికులతో మరియు విజయవాడ APCOS వారి కార్యాలయము మరియు గుంటూరు EPF & విజయవాడ ESI రీజనల్ ఆఫీస్ వారితో ఎప్పటికప్పుడు సమన్వయము (Liason) చేసుకుంటూ కార్మికులకు త్వరితగతిన అవసరమైన అన్ని సేవలు, క్లైయిమ్స్ వంటివి సకాలంలో పొందే విధంగా మరియు కోర్టు వ్యవహారాలూ, ఇతర ESI & EPF సంబంధిత అంశాల్లో వి.ఎం.సి తరఫున కార్యకలాపాలు నిర్వహించడానికి సదరు ఏజెన్సీ అయినటువంటి M/s.V.K.Software Solutions వారికి వి.ఎం.సి లో వివిధ విభాగాల్లో మంజూరు అయినటువంటి 5,000 లకు పైబడి పనిచేస్తున్న పొరుగుసేవా కార్మికులందరికీ ప్రతి ఉద్యోగికి నెలకు రూ.28.00 + GST అదనముగా సేవా రుసుము చొప్పున 24 నెలల పాటు అనగా వి.ఎం.సి తో ఒప్పందం కుదుర్చుకున్న తేదీ నుండి వారి యొక్క సేవలు వినియోగించుకొనే విధముగా పరిపాలనా పరమైన ఆమోదం కోరుతూ సదరు సేవల పనిని M/s. V.K.Software Solutions వారికి అప్పగించి అగ్రిమెంట్ చేసుకొనుటకు మరియు సదరు ఖర్చు మొత్తము రూ.40,00,000/-లను వారికి చెల్లించుటకు ఆర్థిక పరమైన ఆమోదం కోరుతూ స్థాయి సంఘం వారి చర్చనీయాంశమునకు సమర్పించడమైనది.

(Rc.B28-119004/2015)

21/62- విజయవాడ నగరపాలక సంస్థ నందు గల వివిధ స్కూళ్ళలోని విద్యార్థినీ, విద్యార్థులకు యోగా టీచర్ శిక్షణ ఇచ్చుచున్నారు. యోగా టీచర్ అయిన శ్రీమతి టి.సూర్య చంద్రకుమారి గారికి స్టాండింగ్ కమిటీ వారి తీర్మానము ప్రకారము నెలకు వేతనము రూ.18,000/-లు చొప్పున చెల్లించుచున్నాము. వీరి యొక్క కాంట్రాక్టు కాలపరిమితి ది: 31-03-2022 తో ముగిసినది.

స్కూల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, అమరావతి వారు విజయవాడ నగర పాలక సంస్థకు సంబంధించిన స్కూల్స్ నందు పని చేయు టీచర్లకు సంబంధించిన ఎస్టాబ్లిష్మెంట్ ను విద్యాశాఖకు అప్పగించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినారు. సదరు ఉత్తర్వుల ననుసరించి విజయవాడ నగర పాలక సంస్థ టీచర్లకు సంబంధించిన ఎస్టాబ్లిష్మెంట్ ను 25-06-2022 న విద్యాశాఖకు అప్పగించడమైనది మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ కు సంబంధించి తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు వారిని యధా స్థానములో కొనసాగించవలసినదిగా తెలియజేసినారు. అందువలన శ్రీమతి టి. సూర్య చంద్ర కుమారి, యోగా టీచర్ యొక్క కాంట్రాక్టు ను ప్రస్తుతం 6 నెలల కాల పరిమితికి లోబడి వారి కాంట్రాక్టును పొడిగించవచ్చును.

శ్రీమతి టి.సూర్య చంద్ర కుమారి, యోగా టీచర్ యొక్క సేవలు విజయవాడ నగరపాలక సంస్థ హైస్కూల్సు నందు గల విద్యార్థినీ, విద్యార్థులకు ఆరోగ్యము మరియు చదువు నందు మంచి ఫలితములు సాధించుటకు యోగా ఉపయోగపడుచున్నందున ఈమె యొక్క సేవలు వినియోగించుటకుగాను ఈమె యొక్క కాంట్రాక్టు కాలపరిమితిని మరియొక 6 నెలలపాటు అనగా ది: 01-04-2022 నుండి ది: 30-09-2022 వరకు మరియు వారికి గౌరవ వేతనము క్రింద నెలకు రూ.18,000/- చొప్పున (18000 x 06 = 1,08,000/-, E.P.F-25% & E.S.I-4%) చెల్లించుటకుగాను మరియు ప్రస్తుతము అమలులో ఉన్న నియమ నిబంధనల ప్రకారము రాజీవ్ సేవా సమైక్య వారితో కాంట్రాక్టు పొడిగించుటకుగాను మరియు ఈమె యొక్క గౌరవ వేతనము జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచనను స్థాయీ సంఘము వారికి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(ఆర్ సి. కె2-160738/2010)

22/63- ది.15-07-2022వ తేది గల లేఖ నందు గౌరవ మేయర్ గారు మేయర్ పేషీ నందు జరుగు కార్పోరేటర్లు, ప్రజా ప్రతినిదుల సమావేశములకు మరియు ప్రెస్ మీట్ లకు టీ / కాఫీ, స్నాక్స్ సరఫరా చేయుటకు మరియు ప్రముఖులను సన్మానించుటకు పూల బొకేలు మరియు షాల్స్ కొనుగోలు చేయుటకుగాను మంజూరు చేసిన Imprest మొత్తము రూ.10,000/-లు సరిపోనందున సదరు Imprest మొత్తమును రూ.20,000/-లకు పెంచవలసినదిగా కోరినారు.

అందుపై, పై ఖర్చుల నిమిత్తము మేయర్ గారి ఛాంబర్ నకు రూ.10,000/-లు గతములో మంజూరు చేయబడినవి అనియూ, సదరు మొత్తమును రూ.20,000/-లకు పెంపుదల చేయుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.M3-112693/2022)

23/64- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-06-2022 నుండి ది.30-06-2022వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**ది.19-07-2022 వ తేదీ మంగళవారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

24/65- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 31వ డివిజన్ మధురా నగర్ నందు గల పార్కు నుండి రామాలయము వరకు ఉన్న రోడ్డు మొత్తము పాడైపోయినది. ఈ ప్రాంతము నందు నివసించు ప్రజలు మరియు వాహనదారులు సదరు రోడ్డు నందు ప్రయాణించుటకు చాలా ఇబ్బందులు పడుచున్నారు. విజయవాడ నగర పాలక సంస్థ సెంట్రల్ నియోజక వర్గ శాసన సభ్యులు గౌరవనీయులైన శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారు గడప గడపకు పాదయాత్రలో భాగముగా ఈ రోడ్డును సందర్శించి సదరు పాడైపోయిన రోడ్డునకు BT Renewal చేయవలసినదిగా ఉన్నతాధికారులను కోరియున్నారు.

అందుపై అధికారుల ఆదేశాలనుసారము పైన పేర్కొనబడిన రోడ్డునకు BT Renewal చేయుటకు గాను 2021-22 SSR ను అనుసరించి రూ.31.13 లక్షలకు అంచనాలు తయారు చేయడమయినది.

| వరుస సంఖ్య | పని పేరు | అంచనా విలువ (రూ.లక్షలలో) |
|---|---|---|
| 1 | 31వ డివిజన్ మధురా నగర్ నందు గల పార్కు నుండి రామాలయం వరకు తారు రోడ్డు వేయుట. | 31.13 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పారిపాలన ఆమోదము కోరుచూ చేసిన ప్రతిపాదన స్థాయి సంఘం వారి ముందుంచడమయినది.

(Rc.No.E11-112677/2022)

25/66- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 61వ డివిజన్ నందు, డిస్నీ ల్యాండ్ రోడ్ నుండి ఇన్నర్ రింగ్ రోడ్డు కు కనెక్టింగ్ అగు 60 ఫీట్ మాస్టర్ ప్లాన్ రోడ్ కలదు. ఈ మాస్టర్ ప్లాన్ రోడ్ కచ్చా రోడ్ గా ఉన్నది. ఈ రోడ్డు నందు ఎటువంటి పక్కా రోడ్ల నిర్మాణము చేపట్టి యుండలేదు మరియు ఈ మధ్య కురిసిన వర్షముల వలన ఈ రోడ్డు మొత్తము పాడయిపోయి, సదరు రోడ్డు నందు నివసించు ప్రజలు ప్రయాణించడానికి చాల ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ మాస్టర్ ప్లాన్ రోడ్డు వాంబే కాలనీ, శాంతినగర్ మరియు సింగ్ నగర్ ప్రజలకు ప్రయాణించడానికి ప్రధాన రహదారిగా ఉన్నది. గౌరవనీయులైన శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు, Hon'ble MLA విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం శాసనసభ్యులు మరియు కమీషనర్ గారు గాళ్ళ వెంకయ్య కాలనీ పర్యటనలో భాగంగా ఈ రోడ్డు ను సందర్శించి సదరు పైన తెలిపిన మాస్టర్ ప్లాన్ రోడ్ ను అభివృద్ధి చేయవలసినదిగా ఆదేశించి ఉన్నారు.

అందుపై ఈ క్రింద తెలిపిన పనికి గాను 2021-22 SSR ను అనుసరించి రూ.28.07 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Formation with Quarry Rubbish & GSB to Master Plan 60'-0" Road from Payakapuram Pond to IRR in 61st division. | 28.07 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్థాయి సంఘం వారి అనుమతి కొరకు వ్రాసిన ప్రియాంబులు ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.No.E11-112725/2022)

26/67- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 57వ డివిజన్ నందు న్యూ ఆర్.ఆర్. పేట లోని ఆఫీసు ఎదురుగా గల పద్మావతి ఎన్క్లేవ్ రోడ్డు మరియు ఆర్.ఆర్. పేట కనెక్టింగ్ రోడ్డు కచ్చా రోడ్లుగా ఉన్నవి. ఈ రోడ్ల నందు ఎటువంటి పక్కా రోడ్డు నిర్మాణము చేపట్టి యుండలేదు. మరియు ఈ మధ్య కురిసిన వర్షముల వలన ఈ రోడ్లు మొత్తము పాడైపోయినవి. సదరు రోడ్ల నందు నివసించు ప్రజలు ప్రయాణించటానికి చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. గౌరవనీయులైన శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు, Hon'ble MLA విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం శాసనసభ్యులు గడప గడపకు పాదయాత్ర పర్యటనలో భాగంగా ఈ రోడ్లను సందర్శించి సదరు పైన తెలిపిన కచ్చా రోడ్లను తారు రోడ్లుగా అభివృద్ధి చేయవలసినదిగా కోరియున్నారు.

అందుపై ఈ క్రింద తెలిపిన పనికి గాను 2021-22 SSR ను అనుసరించి రూ.49.65 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S.No. | Name of the work | Est. Amount (Rs.in Lakhs.) |
|---|---|---|
| 1 | Providing BT with Hotmix process to opposite sub-stations roads (Padmavati Enclave) and connecting road in New R.R.Pet in 57th Division. | 49.65 |

పైన తెలుపబడిన పనిని VMC సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్ధాయీ సంఘము వారి అనుమతి కొరకు వ్రాసిన ప్రియాంబులు ఆమోదము కొరకు ఉంచటమైనది.

(Rc.E11-112724/2022)

27/68- విజయవాడ నగరపాలక సంస్థ స్పోర్ట్స్ విభాగమునకు సంబంధించి నగరములో గల 12 వ్యాయమశాలలకు 9 మంది జిమ్ కోచ్ లు పనిచేయుచున్నారు. ప్రస్తుతము చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం జిమ్, గురునానక్ కాలనీ స్విమ్మింగ్ పూల్ జిమ్ నూతనముగా ఆధునీకరించిన దృష్ట్యా ఇద్దరు జిమ్ కోచ్ లను నెలవారీ రూ.12,000/-లు గౌరవ వేతనముపై తాత్కాలికముగా నియమించు నిమిత్తము **ఆఫీసు వారి సూచనను స్థాయి సంఘము వారి ముందుంచటమైనది.**

(ఆర్‌సి. స్పోర్ట్స్/131379/2022)

28/69- విజయవాడ నగరపాలక సంస్థ స్పోర్ట్స్ విభాగమునకు సంబంధించిన ఇందిరా గాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియం నందు ఒక బాస్కెట్ బాల్ కోర్ట్ ను నిర్వహించుచున్నది. క్రీడాకారులకు బాస్కెట్ బాల్ కోర్ట్ ను ఉదయం గం.09.00 ల నుండి మధ్యాహ్నం గం.12.00 ల వరకు మరియు సాయంత్రం గం.07.30 ని.ల నుండి రాత్రి గం.10.00 ల వరకు వినియోగములో ఉంచుటకు మరియు నెలవారీ ఫీజులను ఈ క్రింది విధముగా నిర్ణయించుటకు గాను ఆఫీసు వారి సూచనను స్థాయి సంఘము వారి ముందుంచటమైనది.

| క్రమ సంఖ్య | క్రీడాంశము | సభ్యత్వ రుసుము రూ. | నెలవారీ ఫీజు ఒకరికి (ఒక గంట సమయమునకు) రూ. |
|---|---|---|---|
| 1 | బాస్కెట్ బాల్ | 500 | 500 |

(ఆర్‌సి. స్పోర్ట్స్/116809/2022)

29/70- విజయవాడ నగర పాలక సంస్థకు చెందిన అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకిచ్చుటకుగాను ది.30-04-2021న పిలువబడిన టెండరు-కం-బహిరంగ వేలము ద్వారా శ్రీ పి.మణిదీప్ గారికి హెచ్చు ధరకు అనగా రూ.7,00,000/-లకు ది.14-07-2021 నుండి ది.13-07-2022 వరకు కేటాయించటమైనది. సదరు లీజు కాలము ది.13-07-2022తో ముగియుచున్నందున అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశమునకు ప్రస్తుతము లీజుదారుడు కోరిన విధముగా మరియొక సంవత్సర కాలమునకు 11% పెంపుదలతో కేటాయించుటకు లేదా తిరిగి టెండర్లు పిలుచుటకు అనుమతి కోరటమైనది.

సదరు పార్కింగ్ ప్రదేశము యొక్క వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

| వ. నెం. | పార్కింగ్ ప్రదేశము | విస్తీర్ణము చ.అ. లలో | ప్రస్తుత లీజు రూ. | లీజు కాలపరిమితి | లీజు పెంపుదల రూ. | మొత్తము రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశము | 8690 | 7,00,000 | ఒక సంవత్సరం | 77,000 | 7,77,000 |

పై పట్టికలో తెలియజేయబడిన ప్రకారము ప్రస్తుత లీజుదారుడైన శ్రీ పి.మణిదీప్ గారికి గత సంవత్సరం లీజు మొత్తమునకు 11% పెంపుదల చేసి అనగా రూ.7,77,000/-లకు మరియు మరియొక సంవత్సరము కేటాయించుటకు

(లేదా)

సదరు పెంచిన మొత్తము అనగా రూ.7,77,000/-లను అప్ సెట్ విలువగా ఉంచి తిరిగి టెండర్లు పిలుచుటకు గాను తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-107155/2021 – E.No.5633)

30/71- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అజిత్ సింగ్ నగర్ లోని 40MLD STP వద్ద 2 నెం. ల 40HP ఫిక్స్డ్ ఏరేటర్లు ఇన్‌స్టాల్ చేయడమైనది. ఇన్‌స్టాల్ చేసిన ఏరేటర్లు 2011 నుండి పని చేస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న ఏరేటర్లు విశ్రాంతి లేకుండా నిరంతరం పని చేస్తున్నాయి. మరియు స్టాండ్‌బై ఏరేటర్లు కూడా ఏమీ లేవు. ప్రస్తుతం అజిత్ సింగ్ నగర్ లోని 40MLD STP వద్ద BOD స్థాయి 30 నుండి 40 mg/Lగా నమోదు అవుతున్నవి. PCB నిబంధనల ప్రకారం BOD 20mg/L కంటే తక్కువగా ఉండవలెను. దీనివలన అదనపు ఏరేటర్‌లను ఇన్‌స్టాల్ చేసి ఆక్సీకరణను పెంచాలి అలాగే PCB ప్రమాణాల మార్కు వరకు BOD స్థాయిలను తగ్గించవలసి ఉన్నది. దీనిపై ఉన్నత అధికారుల సూచన మేరకు STPకు అదనముగా 1నెం. 40HP ఫ్లోటింగ్ టైప్ ఏరేటర్లను ఏర్పాటు చేసి ఆక్సీకరణను పెంచాలని మరియు PCB ప్రమాణాల మార్కు వరకు BOD స్థాయిలను తగ్గించాలని తెలిపినారు. తదుపరి అజిత్ సింగ్ నగర్ లోని 40MLD STP కు 1నెం. 40HP ఫ్లోటింగ్ టైప్ ఏరేటర్లను ఏర్పాటు చేయుటకు SSR 2021-22 మరియు స్థానిక కొటేషన్ రేట్లు ఆధారంగా **Supply and Fixing of 1No. 40HP TRITON AERATORS of floating type for reducing the BOD levels at 40MLD Ajith Singh nagar STP in Circle-2 area** అంచనా తయారు చేయగా రూ.23,04,000/- (GST@18%, QC@1.99%, GST on QC @18% మరియు NAC @ 0.1% తో కలిపి) లుగా వచ్చినది. సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ ద్వారా కేటాయించిన రూ.2,50,00,000/- 2022-23 బడ్జెట్ (230-50-07) నుంచి వెచ్చించుటకు అనుమతి కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.
(ఆర్ సి. E3-112726/2022)

31/72- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఆటోనగర్ లోని 10MLD పాత STP వద్ద 10 నెం. లు 15HP ఫిక్స్డ్ ఏరేటర్లు ఇన్‌స్టాల్ చేయడమైనది. ఇన్‌స్టాల్ చేసిన ఏరేటర్లు 2005 నుండి పని చేస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న ఏరేటర్లు విశ్రాంతి లేకుండా నిరంతరం పని చేస్తున్నాయి మరియు స్టాండ్‌బై ఏరేటర్లు కూడా లేవు. ప్రస్తుతం ఆటోనగర్ లోని 10MLD పాత STP వద్ద BOD స్థాయి 30 నుండి 40 mg/Lగా నమోదు అవుతున్నవి. PCB నిబంధనల ప్రకారం BOD 20mg/L కంటే తక్కువగా ఉండవలెను. దీనివలన అదనపు ఏరేటర్‌లను ఇన్‌స్టాల్ చేసి ఆక్సీకరణను పెంచాలి అలాగే PCB ప్రమాణాల మార్కు వరకు BOD స్థాయిలను తగ్గించవలసి ఉన్నది. దీనిపై ఉన్నత అధికారుల సూచన మేరకు STPకు అదనముగా 2 నెం. ల 20HP ఫ్లోటింగ్ టైప్ ఏరేటర్లను ఏర్పాటు చేసి ఆక్సీకరణను పెంచాలని మరియు PCB ప్రమాణాల మార్కు వరకు BOD స్థాయిలను తగ్గించాలని తెలిపినారు. తదుపరి ఆటోనగర్ లోని పాత 10MLD STPకు 2నెం. ల 20HP ఫ్లోటింగ్ టైప్ ఏరేటర్లను ఏర్పాటు చేయుటకు SSR 2021-22 మరియు స్థానిక కొటేషన్ రేట్లు ఆధారంగా **Supply and Fixing of 2 No's 20HP TRITON AERATORS of floating type for reducing the BOD levels to Old 10MLD Auto Nagar STP In circle-3 area** అంచనా తయారు చేయగా రూ.29,60,000/- (GST@18%, QC@1.99%, GST on QC @18% మరియు NAC @0.1% తో కలిపి) లుగా వచ్చినది. సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ ద్వారా కేటాయించిన రూ.1,00,00,000/- 2022-23 బడ్జెట్ (230-50-07) నుంచి వెచ్చించుటకు అనుమతి కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.
(ఆర్ సి. E3-112727/2022)

32/73- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లు, భవనాలు, ఉద్యానవనాలు & స్టేడియంలు మొదలైన వివిధ అభివృద్ధి పనులను ఒక క్రమపద్ధతి ప్రకారము చేపట్టుటకు మరియు సమర్థవంతంగా అమలు చేయడానికి VMC అధికారులతో కలిసి పనిచేయడానికి ఒక అర్బన్ ప్లానర్, డిజైనర్ కమ్ ఆర్కిటెక్ట్ యొక్క సేవలు అవసరం. దీనిపై ఉన్నత అధికారుల సూచనల మేరకు కాంట్రాక్ట్ ఏజెన్సీ ద్వారా టెండర్ విధానము పై ఒక అర్బన్ ప్లానర్, డిజైనర్ కమ్ ఆర్కిటెక్ట్‌ని నియమించాలని తెలిపినారు.

పైన తెలిపిన విధముగా అర్హత కలిగిన అర్బన్ ప్లానర్, డిజైనర్ కమ్ ఆర్కిటెక్ట్ ను **(Engaging of Urban Planner, Designer cum Architect for a period of One Year)** ఒక సంవత్సర కాలమునకు కాంట్రాక్ట్ ఏజెన్సీ ద్వారా టెండర్ విధానముపై నియమించుటకు మరియు తయారు చేసిన అంచనా మొత్తము రూ.**9,60,000/- (అక్షరాల తొమ్మిది లక్షల అరవై వేలు మాత్రమే) లను విజయవాడ నగరపాలక సంస్థ** జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు అనుమతి కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.

**(ఆర్ సి.** E3 -112862/2022**)**

33/74- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రామలింగేశ్వర నగర్ లోని 10MLD పాత STP వద్ద 5 నెం. లు 20HP ఫిక్స్ డ్ ఏరేటర్లు ఇన్‌స్టాల్ చేయడమైనది. ఇన్‌స్టాల్ చేసిన ఏరేటర్లు 2005 నుండి పని చేస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న ఏరేటర్లు విశ్రాంతి లేకుండా నిరంతరం పని చేస్తున్నాయి. మరియు స్టాండ్‌బై ఏరేటర్లు కూడా ఏమీ లేవు. ప్రస్తుతం రామలింగేశ్వర నగర్ లోని 10MLD పాత STP వద్ద BOD స్థాయి 30 నుండి 40 mg/Lగా నమోదు అవుతున్నవి. PCB నిబంధనల ప్రకారం BOD 20mg/L కంటే తక్కువగా ఉండవలెను. దీనివలన అదనపు ఏరేటర్‌లను ఇన్‌స్టాల్ చేసి ఆక్సీకరణను పెంచాలి అలాగే PCB ప్రమాణాల మార్కు వరకు BOD స్థాయిలను తగ్గించవలసి ఉన్నది. దీనిపై ఉన్నత అధికారుల సూచన మేరకు STPకు అదనముగా 2 నెం.ల 20HP ఫ్లోటింగ్ టైప్ ఏరేటర్లను ఏర్పాటు చేసి ఆక్సీకరణను పెంచాలని మరియు PCB ప్రమాణాల మార్కు వరకు BOD స్థాయిలను తగ్గించాలని తెలిపినారు. తదుపరి రామలింగేశ్వర నగర్ లోని పాత 10MLD STPకు 2 నెం. ల 20HP ఫ్లోటింగ్ టైప్ ఏరేటర్లను ఏర్పాటు చేయుటకు SSR 2021-22 మరియు స్థానిక కొటేషన్ రేట్లు ఆధారంగా **Supply and Fixing of 2 No's 20HP TRITON AERATORS of floating type for reducing the BOD levels at 10MLD Old Ramalingeswara nagar STP in Circle-3 area** అంచనా తయారు చేయగా రూ.29,60,000/- (GST@18%, QC@1.99%, GST on QC @ 18% మరియు NAC @ 0.1% తో కలిపి) లుగా వచ్చినది. సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ ద్వారా కేటాయించిన రూ.70,00,000/- 2022-23 బడ్జెట్ (230-50-07) నుంచి వెచ్చించుటకు అనుమతి కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.

(ఆర్ సి. E3-112728/2022)

34/75- విజయవాడ నగరపాలక సంస్థ మెయిన్ ఆఫీసు నందు వీడియో కాన్ఫరెన్స్‌లు, జూమ్ మీటింగ్‌లు మొదలైన వాటితో సహా వివిధ అధికారిక సమావేశాల కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉపయోగించబడుతున్నది. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సోషల్ మీడియా ద్వారా అందుతున్న అన్ని ప్రజా ఫిర్యాదులు, ఎలక్ట్రానిక్ మీడియాలో వార్తల క్లిప్పింగ్‌లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పర్యవేక్షణ మొదలైన వాటిని పర్యవేక్షించడానికి కంప్యూటర్లు & డిజిటల్ స్క్రీన్‌లను అమర్చడమైనది. ఈ కంప్యూటర్‌లు & డిజిటల్ స్క్రీన్‌లను పర్యవేక్షించడానికి మరియు వీడియో కాన్ఫరెన్స్‌లు, జూమ్ మీటింగ్‌ల అంతరాయాలను నివారించడానికి VMCలో ఉన్న హార్డ్‌వేర్ ఇంజనీర్‌లతో కలిసి

పనిచేయడానికి ఒక అర్హత కలిగిన కంప్యూటర్ నిపుణుడి యొక్క సేవలు అవసరం ఉన్నది. దీనిపై ఉన్నత అధికారుల సూచనల మేరకు కాంట్రాక్ట్ ఏజెన్సీ ద్వారా టెండర్ విధానముపై ఒక అర్హత కలిగిన కంప్యూటర్ నిపుణుడిని కమాండ్ కంట్రోల్ సెంటర్ ను పర్యవేక్షించడానికి, ప్రెజెంటేషన్స్ తయారు చేయుటకు మరియు VMC కొరకు సాఫ్ట్ వేర్ తయారు చేయుటకు నియమించాలని తెలిపినారు.

పైన తెలిపిన విధముగా ఒక అర్హత కలిగిన కంప్యూటర్ నిపుణుడిని కమాండ్ కంట్రోల్ సెంటర్ ను పర్యవేక్షించడానికి **(Engaging of Consultant to work in Command Control Centre, Preparation of Presentations and Development of Software for VMC needs in VMC Main Office Premises for a period of One Year)** ఒక సంవత్సర కాలమునకు కాంట్రాక్ట్ ఏజెన్సీ ద్వారా టెండర్ విధానముపై నియమించుటకు మరియు తయారు చేసిన అంచనా మొత్తము రూ.**9,60,000/- (అక్షరాల తొమ్మిది లక్షల ఆరవై వేలు మాత్రమే) లను విజయవాడ నగరపాలక సంస్థ** జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు అనుమతి కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.

(ఆర్ సి .E3-112861/2022)

సెక్రటరీ i/c,

విజయవాడ నగరపాలక సంస్థ.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**<u>తేది: 19-07-2022</u>**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.19-07-2022 మంగళవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**<u>ది .19-07-2022న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు</u>**

| | |
|---|---|
| 1/42 | ధృవపరచడమైనది. |
| 2/43 | వాయిదా వేయడమైనది. |
| 3/44 | ఆమోదించడమైనది. |
| 4/45 | ఆమోదించడమైనది. |
| 5/46 | వాయిదా వేయడమైనది. |
| 6/47 | ఆమోదించడమైనది. |
| 7/48 | ఆమోదించడమైనది. |
| 8/49 | ఆమోదించడమైనది. |
| 9/50 | ఆమోదించడమైనది. |
| 10/51 | వాయిదా వేయడమైనది. |
| 11/52 | ఆమోదించడమైనది. |
| 12/53 | వాయిదా వేయడమైనది. |
| 13/54 | వాయిదా వేయడమైనది. |

| | |
|---|---|
| 14/55 | వడ్డీ వివరములు తెలియజేయుచూ పూర్తి వివరములు తెలుపవలసినదిగా కోరుచూ వాయిదా వేయడమైనది. |
| 15/56 | వాయిదా వేయడమైనది. |
| 16/57 | ఆమోదించడమైనది. |
| 17/58 | ఆమోదించడమైనది. |
| 18/59 | ఆమోదించడమైనది. |
| 19/60 | ఆమోదించడమైనది. |
| 20/61 | ఆమోదించడమైనది. |
| 21/62 | ఆమోదించడమైనది. |
| 22/63 | ఆమోదించడమైనది. |
| 23/64 | రికార్డు చేయడమైనది. |
| **అదనపు అంశములు** | |
| 24/65 | ఆమోదించడమైనది. |
| 25/66 | ఆమోదించడమైనది. |
| 26/67 | ఆమోదించడమైనది. |
| 27/68 | ఆమోదించడమైనది. |
| 28/69 | ఆమోదించడమైనది. |
| 29/70 | ప్రస్తుత లీజుదారుడైన శ్రీ పి.మణిదీప్ గారికి గత సవత్సర లీజు మొత్తముపై 11% పెంపుదల చేసి రూ.7,77,000/-ల లీజు రుసుము చెల్లింపుపై మరియొక సంవత్సరమునకు లీజు కేటాయించుటకు ఆమోదించడమైనది. |
| 30/71 | ఆమోదించడమైనది. |
| 31/72 | ఆమోదించడమైనది. |
| 32/73 | ఆమోదించడమైనది. |
| 33/74 | ఆమోదించడమైనది. |
| 34/75 | ఆమోదించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**ఎజెండా లోని 23/64వ అంశమునకు అనుబంధము:**

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.-01-6-2022 నుండి 30-06-2022 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు

| వ. నెం. | వివరములు | 01-06-2022 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30-06-2022 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 47,01,61,360 | 26,78,10,865 | 73,79,72,225 | 17,59,29,570 | 56,20,42,655 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 5,33,70,593 | 0 | 5,33,70,593 | 0 | 5,33,70,593 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 33,61,34,357 | 11,16,55,641 | 44,77,89,998 | 18,73,90,790 | 26,03,99,208 |
| 3 | అమృత్ పధకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్ధిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 35,87,78,753 | 0 | 35,87,78,753 | 1,22,65,519 | 34,65,13,234 |
| 5 | 15 వ ఆర్ధిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 123,79,04,316 | 38,43,08,101 | 162,22,12,417 | 2,54,79,320 | 159,67,33,097 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,28,118 | 8,704 | 4,36,822 | 0 | 4,36,822 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,26,768 | 12,573 | 4,39,341 | 0 | 4,39,341 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 30,72,180 | 83,793 | 31,55,973 | 0 | 31,55,973 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 10,55,427 | 0 | 10,55,427 | 7,96,407 | 2,59,020 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,03,24,133 | 2,81,587 | 1,06,05,720 | 0 | 1,06,05,720 |
| 6 | రే (RAY) | 1,09,40,324 | 2,98,393 | 1,12,38,717 | 0 | 1,12,38,717 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | 0 | 32,58,021 | 0 | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant) | 16,927 | 697 | 17,624 | 0 | 17,624 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 36,94,695 | 0 | 36,94,695 | 23,44,964 | 13,49,731 |
| 10 | లబ్దిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 28,72,020 | 11,87,350 | 40,59,370 | 0 | 40,59,370 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పధకము (NULM) | 17,43,867 | 0 | 17,43,867 | 0 | 17,43,867 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని  సెక్షన్ 193 ననుసరించి ది.-01-6-2022 నుండి 30-06-2022 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు

| వ. సెం. | వివరములు | 01-06-2022 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30-06-2022 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,20,649 | 9,120 | 2,29,769 | 0 | 2,29,769 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | 0 | 959 | 0 | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 10,40,670 | 0 | 10,40,670 | 0 | 10,40,670 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | 0 | 1,99,868 | 0 | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 35,43,297 | 90,548 | 36,33,845 | 0 | 36,33,845 |
| 19 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 7,92,360 | 0 | 7,92,360 | 0 | 7,92,360 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | 0 | 2,20,516 | 0 | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 22 | స్వచ్చాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | 0 | 30,091 | 0 | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | 0 | 29,902 | 0 | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | 0 | 32,524 | 0 | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | 0 | 75,165 | 0 | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | 0 | 23,71,696 | 0 | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 28 | కాలుష్య నియంత్రణ మండలి (PCB) | 29,63,029 | 0 | 29,63,029 | 29,63,029 | 0 |
| 29 | అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) | 0 | 0 | 0 | 0 | 0 |
| 30 | టిడ్కో ఇళ్ళు నిమిత్తము వసూలు చేయబడిన బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ తిరిగి చెల్లించు నిధులు | 39,46,000 | 0 | 39,46,000 | 0 | 39,46,000 |

| 1-6-2022 నుండి 30-6-2022 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| వ.సెం. | **జమలు** | మొత్తం (రూ ) |
| 1 | పన్నులు | 26,08,26,706 |
| 2 | ఇతర పన్నులు | 7,18,34,865 |
| 3 | డి.పి. యం.ఎస్ | 1,18,46,991 |
| 4 | ఇతరములు | 67,82,361 |
| 5 | ఎస్ సి ఎస్ పి గ్రాంట్ ( సి.డి.యం.ఎ విడుదల చేసినవి ) | 1,11,25,000 |
| 6 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు (సి.డి.యం.ఎ విడుదల చేసినవి) | 1,20,08,045 |
| 7 | సచివాలయము ఎల్. టి. సి సి (సి.డి.యం.ఎ విడుదల చేసినవి) | 50,42,538 |
| | **మొత్తం** | **37,94,66,506** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 7,53,62,817 |
| 2 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు (SCSP) | 2,31,26,560 |
| 3 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు (వెహికల్ స్పేర్ పార్ట్స్ & మర్మత్తులు) | 54,41,491 |
| 4 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 18,14,722 |
| 5 | జీత భత్యములు | 64,99,898 |
| 6 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 5,70,529 |
| 7 | ఇ.ఎస్.ఐ చెల్లింపులు & ఇ పి ఎఫ్ చెల్లింపులు | 97,713 |
| 8 | జి ఎస్ టి చెల్లింపులు | 27,33,916 |
| 9 | వాహనముల అద్దె చెల్లింపులు | 1,80,400 |
| 10 | ఇంజినీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 98,909 |
| 11 | అక్కౌంట్స్ సెక్షన్ "సీ" బిల్లులు | 52,910 |
| 12 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 26,03,401 |
| 13 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 2,70,235 |
| 14 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 20,60,463 |
| 15 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 33,250 |
| 16 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 5,22,643 |
| 17 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 1,07,000 |
| 18 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్ ) సెక్షన్ "సీ" బిల్లులు | 4,82,136 |
| 19 | ఆర్. ఎఫ్.ఓ "సీ" బిల్లులు | 41,100 |
| 20 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 28,91,571 |
| 21 | టెలిఫోన్ బిల్లులు | 5,43,860 |
| 22 | పోస్టల్ ఛార్జీలు | 9,000 |
| 23 | టెండర్ నోటిఫికేషన్ / ప్రకటనల ఛార్జీలు | 2,56,827 |
| 24 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,38,71,645 |
| 25 | పెట్రోల్ కొనుగోలు | 23,61,789 |
| 26 | మట్టి ఖర్చులు | 30,000 |
| 27 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి క్రొత్త స్తంభముల కొరకు చెల్లింపులు | 37,90,516 |
| 28 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 15,17,710 |
| 29 | ఎక్స్ గ్రేషియా చెల్లింపు | 7,00,000 |

| 1-6-2022 నుండి 30-6-2022 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| **వ.నెం.** | **జమలు** | మొత్తం (రూ ) |
| 30 | గౌరవ వేతనము | 4,38,300 |
| 31 | విద్యా వాలెంటీర్ల వేతనములు | 36,35,260 |
| 32 | సచివాలయము ఎల్. టి. సి సి | 2,64,999 |
| 33 | ఎస్ బి ఐ లోన్ చెల్లింపులు | 2,35,18,000 |
| | **మొత్తం** | **17,59,29,570** |

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. లో జూన్ 2022 నెలకు గాను పంపబడిన బిల్లుల వివరములు | | |
|---|---|---|
| **వ.సెం.** | **వివరములు** | **మొత్తం (రూ )** |
| 1 | ఏ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 18,23,69,932 |
| 2 | ఎస్ సి ఎస్ పి గ్రాంట్ పనుల బిల్లులు చెల్లింపులు | 50,20,858 |
| | **మొత్తము** | **18,73,90,790** |

సం./- ఏలూరి అశోక్ మౌర్య,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.